దూదేకుల ముస్లిం సోదరులకు ఒక ఎమ్మెల్సీ సీటు కేటాయించాలి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను ఆదరించి వారికి సముచిత స్థానం కల్పించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వారికి రాజకీయంగా అందలమెక్కించిన ద్వితీయశ్రేణి నాయకులను అనేకమందిని రాజకీయంగా ప్రోత్సహించి ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్సీలుగా ఎంపీలుగా చేసిన ఏకైక సీఎం ఎవరైనా ఉన్నారంటే ఒకే ఒకరు సీఎం జగన్ మోహన్ రెడ్డి అలాంటి సామజిక విప్లవ కారుడు జగన్ రాష్ట్రంలో దాదాపు 20లక్షల జనాభా ఉన్నప్పటికి స్వాతంత్ర భారతదేశంలో ఇప్పటికి చట్టసభల్లో ప్రవేశం లేని వర్గం దూదేకులముస్లింలు చట్టసభల్లో ప్రవేశం లేని జాతి భవిష్యత్తు లో అంతరిస్తుందని డా బీ ఆర్ అంబేద్కర్ చెప్పారు. మా సమస్య లు బాధలు చెప్పేందుకు ఒక ప్రతినిధి కావాలి కాబట్టి అత్యంత వెనుకబడిన కులమైన దూదేకుల సామాజిక వర్గానికి ఇప్పటివరకు చట్టసభల్లో ప్రవేశం లేదు. మైనారిటీలో ఒక భాగమైనటువంటి దూదేకుల సామాజిక వర్గానికి రాబోవు స్థానిక సంస్థల మరియు గవర్నర్ కోటాలో గాని ఒక ఎమ్మెల్సీ నూర్ బాష్ ముస్లిం దూదేకుల సామాజిక వర్గానికి పార్టీకి పని చేసి ప్రజలకు సేవ చేసే వారికీ కేటాయిస్తారని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూరు కుళాయప్ప, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పాపాసాబ్ పాల్గొన్నారు.

మిన్నంటిన బీరం ఫేర్‌వెల్ వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రకృతి ఒడిలో నెలకొని ఉన్న బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలలో శుక్రవారం ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో, వివిధ రకాల అలంకరణ వస్తువులతో పాఠశాల అందంగా ముస్తాబయింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా డిస్టిక్ డైరెక్టర్ భార్గవ్ రెడ్డి, ఎంపీడీవో రామనాథ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అయిన బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ ఒక చిన్న విత్తనం లాగా మొదలైన ఈ పాఠశాల ఒక మహా వృక్షం లాగా మారిందని మా విద్యాసంస్థల విద్యార్థులను దేశం గర్వించదగ్గ స్థాయిలో తీర్చిదిద్దడానికి అహర్నిశలు తపిస్తామని తెలియజేశారు. తమ విద్యా సంస్థల అభివృద్ధికి తోడ్పాటు నందించినటువంటి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో పిల్లలు పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి కావలసిన అన్ని సౌకర్యాలు తమ పాఠశాల అందిస్తుందని,దేశానికి మంచి పౌరులను అందజేయడమే తమ లక్ష్యమని ఆ లక్ష్యాన్ని చేరడానికి నిరంతర విద్యార్థి లాగా తాము శ్రమిస్తూ ఉంటామని వారు వెల్లడించారు. అలా శ్రమించినందుకే జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారని వారు చెప్పారు. విద్యార్థులు హైస్కూల్లో ఎలా అయితే పోటీ పడి చదువుతారో కాలేజీ లెవెల్లో కూడా అలాగే కష్టపడి చదివితే మీరు అనుకున్న గోల్ రీచ్ అయ్యి గొప్ప ఆఫీసర్లుగా ఎదుగుతారని అనుకున్నది సాధిస్తారని వారు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు కూడా మంచి ఉన్నతమైన విద్యను అందించాలనేటటువంటి నేపథ్యంలోనే బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలను స్థాపించారని, ఈ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు అందరూ కూడా గ్రూప్ వన్ ఆఫీసర్లు, కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లుగా గొప్ప పదవులు అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తేవాలని వారు విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేశారు పాఠశాల వాతావరణం విద్యార్థుల సందడితో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, బీరం కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, హై స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

తాహిర్ ట్రోఫీ 2023 విజేత కేకేఆర్ ఎలవెన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో పోలీస్ క్రికెట్ గ్రౌండ్‌లో కడప కింగ్ రైడర్ ఆధ్వర్యంలో జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిగిన తాహిర్ ట్రోఫీ -2023 లో విజేతగా కేకేఆర్ ఎలవెన్ జట్టు గెలుపొందారు. అలాగే రన్నర్స్‌గా రైసింగ్ కేకెఆర్ ఎలవెన్ గెలపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షుడు పివి రమణ, డాక్టర్ సొహైల్ అహ్మద్, డాక్టర్ నాజిముదీన్, విద్య సాధన డిగ్రీ కాలేజెస్ చైర్మన్ మన్సూర్ అలీఖాన్ లుపాల్గొన్నారు. ఇరువురు మాట్లాడుతూ గెలుపు, ఓటములు సహజమని తప్పనిసరిగా ఎవరు అసంతృప్తి చెందాల్సిన అవసరం లేదన్నారు. క్రీడాకారులకు ఉత్సాహంకోసం ఉల్లాసం కోసం ఇలాంటి ట్రోఫీ నిర్వహించిన కేకేఆర్‌ను మరియు తాహిర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనవికాస్ రాష్ట్ర కార్యదర్శి యునుసు,వాజీద్, వెంకటేష్, వాలేపు శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేడి ప్రతాప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజాస్వామ్య విలువలను పాతరవేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అడ్డదారులను తొక్కుతున్న ఆర్జెడి ప్రతాప్ రెడ్డిపై ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త కాల్వ బ్రహ్మం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆర్జెడి ప్రతాపరెడ్డి అధికారిగా కాకుండా అధికార పార్టీ ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం కడప కర్నూలు అనంతపురం జిల్లాలో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఉండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అధికార పార్టీ ఎన్నికల ఏజెంటుగా ఉన్న ఆర్ జెడ్ ప్రతాపరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించినప్పటికీ లెక్కచేయకుండా అహంభావంతో హెచ్ఎంలతో ప్రభుత్వ ఉపాధ్యాయులతో రహస్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు



విశాలాంధ్ర-పులివెందుల: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గంలోని దాదాపు అన్ని శివాలయాలు శనివారం భక్తులతో పోటెత్తాయి. శివుడి దర్శనం కోసం భక్తులు వేకువ జామున నుంచే క్యూకట్టారు. శివభక్తులు శివుడికి అర్చనలు చేయించారు. గతంలో కరోనా మహమ్మారి కారణంగా శివరాత్రి వేడుకలు అంతంత మాత్రంగానే జరిగాయి. ఈ దఫా ఎలాంటి లాక్‌డౌన్‌లను ప్రభుత్వం విధించకపోవడంతో భక్తులు ఆనందోత్సవాల నడుమ వేడుకలు నిర్వహించుకున్నారు. చాలా ఆలయాలల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కొన్ని ఆలయాల వద్ద భక్తుల కాలక్షేపం కోసం హరికథా, రంగస్థల నాటక ప్రదర్శనలు, భజనలు తదితర భక్తి కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వరాలయం, మండల పరిధిలోని కోనగవేశ్వరస్వామి ఆలయం, పంచలింగాలకోన, గుండాలకోన, అలాగే లింగాల మండలంలోని వనంబావి శివాలయం, కోనమల్లేశ్వరస్వామి ఆలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవక్షేత్రం, భూమయ్యగారిపల్లె గ్రామంలో వెలసిన నాగమల్లేశ్వరాలయం, వేంపల్లె మండలంలోని గవిమల్లేశ్వరాలయం, చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో వెలసిన శివాలయం, సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీ పరిధిలోని భానుకోట సోమేశ్వరక్షేత్రం, తొండూరు మండలంలోని కన్యకచెలిమి, దేవరకోన ఆలయాలల్లో భక్తుల కోలాహలం కన్పించింది. కరోనా వంటి మహమ్మారి దరిదాపుల్లోకి కూడా రాకుండా చూడాలని, అలాగే సకల సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.

చంద్రబాబు రోడ్డుషోను అడ్డుకోవడం అప్రజాస్వామికం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: నారా చంద్రబాబునాయుడు రోడ్డుషోను అనపర్తిలో పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి వెల్లడించారు. టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు రోడ్‌షోను పోలీసులు అడ్డుకొన్నందుకు నిరసనగా శనివారం టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు నల్ల బ్యాడ్జిలు ధరించి ప్లకార్డు ర్యాలీ నిర్వహించారు. అలాగే సైకో పోవాలి సైకిల్ రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వైకాపా ప్రభుత్వ ఆరాచాకాలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షం గొంతు వినిపి స్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందో అర్థం కావడం లేదన్నారు. మాజీ సిఎం చంద్రబాబును అడ్డుకొనేందుకు రోడ్డుకు అడ్డంగా పోలీసులే రోడ్డుపై బైఠాయించడం చూస్తుంటే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తున్నట్లు ఉందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, ఉపాధ్యక్షుడు వీరభద్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల అల్లాబక్షు దక్కా రమేష్, గొగుల మల్లికార్జున, యుగంధర్, యూనిట్ నెంబర్ గిరిధర్ రెడ్డి మడక శ్రీను, మైనార్టీ కార్యదర్శి సైపుల్లా, రామాంజనేయులు, ఈశ్వరయ్య మారుతీ పాల్గొన్నారు.

హరోం హర..శంభోశంకర

వైభవంగా ఆదిదంపతుల కల్యాణం

కేరళ వాయిద్యాలతో గ్రామోత్సవం - భక్తులను ఆశీర్వదించిన శివపార్వతులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఎర్రగుంట్ల ప్రాంతంలోని శివాలయాలు హరోంహర శంభోశంకర అనే భక్తుల నినాదాలతో మారుమ్రోగాయి. ఈ నేపథ్యంలో స్థానిక కడప రోడ్డులోని మహేశ్వరనగర్‌లో కొలువుదీరిన శ్రీ ఉమామహేశ్వరుల మందిరంలో ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామి వారు అమ్మవారి మెడలో మాంగల్యధారణ గావించి పరిణయమాడిన ఘట్టం భక్తులను పరవశింపచేసింది. ఆలయ అర్చకులు అయ్యలూరు కిరణ్‌కుమార్ శర్మ, శ్రవణ్‌కుమార్ శర్మ కల్యాణ వేడుకను ఘనంగా ముగించారు. ఉత్సవాలను పురస్కరించుకొని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి ప్రత్యేక పూలను తెప్పించారు. ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. స్థానిక సాయినగర్‌కు చెందిన నవీన్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డిల సహకారంతో జరిగిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన

గ్రామోత్సవంలో కేరళ నుండి రప్పించిన ప్రత్యేక వాయిద్యాలు స్థానికులను ఓలలాడించాయి. కేరళ వాయిద్యానికి కల్లూరు గంగాధర్‌రెడ్డి (కెఓఆర్), గున్నాల పెద్దిరెడ్డి, నాగెళ్ల విజయశేఖర్‌రెడ్డి సహకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట విన్యాసాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి. ఇందుకు డాక్టర్ ఎస్.రామాంజనే యరెడ్డి, జక్కు వెంకటశివారెడ్డి (వాసు) సహకరించారు. వెండిధార పాత్రను హైదరాబాద్‌కు చెందిన ఎం.శ్రీనివాస్ సమకూర్చగా నాలుగు వెండి నైవేద్య పాత్రలను ప్రసాద్‌రెడ్డి సమకూర్చారు. కడప రోడ్డులోని పలు వీధులలో కొనసాగిన గ్రామోత్స వంలో ఆది దంపతులు భక్తులకు దర్శన మిస్తూ కనువిందు చేశారు. భక్తులు దారి పొడవునా శివపా ర్వతులకు భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించు కున్నారు. ఆలయ ధర్మకర్త, వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి మొత్తం కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షిం చారు. ఆరవ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డితో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు, తుంగా అభిమానులు సహకరించారు.

చంద్రబాబు లోకేష్ పాదయాత్ర చూసి వైసిపికి వణుకు

అడుగడుగున ఆంక్షలు పెడుతున్న ప్రజలు మాత్రం బ్రహ్మరథం పడుతున్నారు - నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ పాదయాత్రలకు వస్తున్న ప్రజా ఆదరణ చూసి వైసిపికి వణుకు పడుతోందని అడుగడుగున ఆంక్షలు పెట్టినప్పటికీ ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మీద ఒక పార్టీ మీ పార్టీలో ఉన్న నాయకులు సిగ్గుండాలి. మీరు జనాలకు చెప్పేది ఒకటి మీరు చేసేది మరొకటి మీరు అధికారం రాకముందు మా జగన్మోహన్ రెడ్డి ఇక్కడే ఇల్లు కట్టుకున్నాడు ఉన్నాడు రాజధాని మార్చే ప్రసక్తి లేదు ప్రతిరోజు సిగ్గు లేకుండా ఆ జబర్దస్త్ రోజా మాట్లాడడం ఆ గుట్కా నాని మాట్లాడడం ఈరోజు వారు ఎక్కడికి వెళ్లారు. సిగ్గు లేకుండా నీ ముఖ్యమంత్రి ఒకటి మాట్లాడుతాడు మీ ఫైనాన్స్ మినిస్టర్ మరొకటి మాట్లాడతాడు. ఆరోజు మూడు రాజధానులు ఈరోజు విశాఖపట్నం రాజధాని మీది ఒక గాలి పార్టీ గాలికి పోయే రోజు దగ్గరకు వచ్చాయి మీకు సిగ్గు లేకుండా నా ఎస్సీలు నా బీసీలు నా మైనటువంటి నా ఎస్టీలు అనే అర్హత మీకు మీ పార్టీకి లేదు ఎందుకనగా ఇదే కమ్యూనిటీలు తినే తిండి అన్నా క్యాంటీన్ ను నాశనం చేశావు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ మోసం చేశావు. భూ పంపిణీ నాశనం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అంబేద్కర్ విదేశీ విద్య రంజాన్ తోఫా, క్రిస్టమస్ కానుక, సంక్రాంతి కానుక, 30 లక్షలు ఇల్లు ఇచ్చానని ఊదర గొడుతున్నారు. మీరు సిగ్గుండాలి ఆ మాట మాట్లాడడానికి ఎస్సీల భూములు లాక్కొని ఎస్సీలకు మైనార్టీలకు ఎస్సీలకు స్మశానంలో అడవుల్లో వారికి ఒక సెంటు ఇచ్చి రోజు మీ వాలంటీర్లు పంపించి ఇల్లు కట్టుకోండి కట్టుకోండి అని వాళ్ళ మీద పడి వాళ్ళు ఎక్కడి నుంచి డబ్బులు ఇచ్చుకోవాలి. ఆరోజు నువ్వు ఏం చెప్పావు ఇల్లు కట్టి తాళం చెవి మీకు ఇస్తాను అని చెప్పావు కొద్దిగ కూడా సిగ్గు లేకుండా ఈరోజు ఏం చేస్తున్నారు. కాబట్టి మీకు నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు నా మైనార్టీలు అనే అర్హత మీకు లేదు మీది ఒక కులం పార్టీ కాబట్టి ఆ కమ్యూనిటీ వాళ్ళు కొంతమంది బాగుపడుతున్నారు. మట్టి మాఫియా, మైనింగ్ మాఫియా భూకంపాలు ఎర్రచందనం దోచుకుంటున్నారు. చిల్లరవాళ్ళ ముఖాన కోట్లు మీరు దండుకుంటూ సిగ్గు లేకుండా మీరు మాట్లాడుతుంటే విని వారికి ఆశాదిపదంగా ఉంది మీరు ఏమి అభివృద్ధి చేశారు చెప్పండి నిన్ను మీవారు చాలా మంది సింహం సింగల్ గా వస్తుంది అంటున్నారు. అదే సింహనికి చంద్రబాబు, లోకేష్ బాబును మీటింగులు చూసి మీకు మీ పార్టీ నాకు తడిచిపోతుంది. వారు ఒక ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల్లోకి వెళ్లి మీరు చెప్పిన హామీలు నెరవేర్చలేదని ఆయన ప్రజల్లోకి వెళ్ళాడు మీరు అన్ని ప్రజలకు చేసి ఉంటే మీకెందుకు భయం ఎందుకు అంటే ప్రజల్లో మీ గుట్టు రట్టు అవుతుందని కాబట్టి గాలికొచ్చారు గాలికి పోతున్నారు. రాబోయే ఎన్నికలు మీకు చివరి ఎన్నికలు గుర్తుపెట్టుకోండి. పోలీసులు మీరు కూడా అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటించండి రాజారెడ్డి రాజ్యాంగం పాటిస్తే ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నాయి గుర్తుపెట్టుకోండి. నిన్న పోలీసులు చేసిన విధానము ఏమంటారు. వైసీపీ కార్యకర్తలారా రోడ్డు పైన బైఠాయించడం ఇంతవరకు భారతదేశ చరిత్రలో జరిగి ఉండదు, చంద్రబాబుని సరదాపు 7 కిలోమీటర్లు నడిపించడం రాజ్యాంగ విదానమా జెడ్ ప్లస్ క్యాటగిరి ఉన్న పెద్దాయన అలా కరెంట్ కట్ చేసి నడిపించడం చాలా దారుణం. ఇది అంతా ప్రజల గమనిస్తున్నారు. ఇదేమి నియంత్ర పాలన కాదు ప్రజా పరిపాలన గుర్తుపెట్టుకోండి.

మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగర శివార్లలోని కొండాయపల్లెలో గల శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంతవైభవంగా ఆరో డివిజన్ కార్పొరేటర్ ఇప్పర్ల నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష హాజరై ఎంతోమంది నమ్మకంతో వచ్చి మొక్కిన ముక్కులన్నీ ఆ భగవంతుడు తీర్చాలని కోరారు అనంతరం కార్పొరేటర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మహాశివరాత్రి పండుగను కన్నుల పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాగే మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తెల్లవారుజామున 4 గంటలకు అర్చకులు స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అప్పటికే కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామి వారిని దర్శించుకుని తన్మయులయ్యారు. పలువురు భక్తులు మొక్కులుచెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్బాష, నగర మేయర్ సురేష్ బాబు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు కోరుకున్నారు. రాత్రి 11 గంటలకు స్వామి వారికి లింగోద్భవ అభిషేకాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో 6 వ డివిజన్ ఇంచార్జ్ నాగేంద్ర ప్రసాద్, మదినేని వెంకట సుధాకర్, శ్రీనివాస్ నాయుడు, రామానాయుడు, సుభాష్ చంద్ర, ప్రసాద్, గుంత పల్లి సుబ్బరాయుడు, శివారెడ్డి, మధుసూదన్, చలపతి పాల్గొన్నారు.

దర్గా స్థలం వివాదంపై అఖిలపక్షం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మోచంపేట రఖిబ్ షావలి దర్గాకు సంబంధించిన స్థల వివాదం కోర్టులో తేలే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని అఖిలపక్ష నేతలు, నగర ముస్లిం ప్రముఖులు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ స్మారక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిన్నటిరోజున రఖీబ్ షావలీ దర్గా నూతనకమిటీ సభ్యులు మాటలను ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంగా అటు తహసీల్దార్, ఇటు ఆర్డీఓ తమ వాదనాలు వినిపించడం సరికాదన్నారు. రామకృష్ణ జూనియర్ కాలేజీ వెనుక వైపు ఉన్న స్థలంలో ఏక పక్షంగా నిర్మాణాలు చేపట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. భూమి లేదని ప్రత్యర్థులు చెబుతూనే కోర్టులో కేసు వేసిన విషయం తెలిసిన మీరు న్యాయంగా ఓటమి తప్పదని భావించి భయాందోళనలు చెందుతున్నారన్నారు. దర్గాకు సంబంధించిన ఆస్తిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఈ విషయంలో కోర్టు తీర్పు వెలువడే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, లేనిపక్షంలో నగర ముస్లింల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధపార్టీలు, సంఘాల ప్రతినిధులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ సలావుద్దీన్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, ఆర్‌సిపి నాయకులు రవిశంకర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్ రెడ్డికి మరోమారు సిబిఐ నోటీసులు

విశాలాంధ్ర - పులివెందుల: మాజీ మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సిబిఐ అధికారులు మరోమారు నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 24వ తేదీన హైదరాబాద్ సిబిఐ కార్యాలయానికి రావాల్సిందిగా శనివారం అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. వివేక హత్య కేసుకు సంబంధించి ఇదివరకే ఒక దపా అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. నోటీసులు జారీ చేయడంతో ఆ పార్టీ వర్గీయులు ఆందోళన నెలకొంది.

వైవి రావు మరణం కార్మిక సంఘానికి తీరని లోటు :ఏఐటియూసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆర్టీసీ సమస్యపై అన్న పిలుపు వినగానే నేను వస్తున్నాను అన్న వైవి రావు అకాల మృతికి పోరుమామిళ్ల మండల సమితి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఏఐటియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వైవిరావు చిత్రపటానికి సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోసు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు అనునిత్యం పనిచేసిన వ్యక్తిగా అమరావతి రాజధాని జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా, కృష్ణాజిల్లా ఆర్టీసీ కార్మికుడు నుండి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా, ఆర్టీసీ ప్రభుత్వ విలీనంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, నిజాయతీ, చిత్త శుద్ధి గల కార్మికవర్గ పక్షపాతి. నమ్మిన సిద్ధాంతంపట్ల విశ్వాసంగల అరుదైన నాయకుడు. ఆర్.టి.సి కార్మికుల ప్రియతమ నేతగా, ప్రభుత్వోద్యోగుల ప్రతిష్ఠాత్మక జె.ఏ.సి.కి ప్రధాన కార్యదర్శిగా, అందరికీ అందుబాటులో ఉండే స్నేహశీలి. కార్మిక, ఉద్యోగుల ఉద్యమం ప్రత్యేకించి, ఏఐటియుసి ఒక నిబద్ధత గల నాయకుణ్ణి కోల్పోయింది. ఆయన మరణం పట్ల హృదయపూర్వక సంతాపాన్ని, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ పోరుమామిళ్ల మండల సమితిగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్, చేతి వృత్తి సంఘం నాయకులు కేశవ, డిగ్రీ కాలేజీ లెక్చరర్ యంబడి ఈశ్వరయ్య, బాన్ సంస్థ అధ్యక్షులు యోహాన్, ఆటో యూనియన్ నాయకులు నర్సింలు, జమాల్, నాగరాజు, పీఎం భాష, రామయ్య, పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన 'భూపేష్'

విశాలాంధ్ర- జమ్మలమడుగు : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మైలవరం మండలం లింగాపురం పంచాయతీ పరిధిలోని త్రిమూర్తుల దేవాలయంలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. అనంతరం దేవస్థాన కమిటీ వారు భూపేష్ రెడ్డిని సన్మానించడం జరిగింది. అనంతరం ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతుల నాగరాజు నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనువాసులురెడ్డి ఆధ్వర్యంలో పి.డి.ఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) ఎం.ఎల్.సి. అభ్యర్థి డా. పోతుల నాగరాజు నామినేషన్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానం పత్రమును లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఆర్ .రంగనాథరెడ్డి, ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి, కె.వి.రమణరెడ్డి ,సుబ్బారాయుడు,తదితరులు కు ఆహ్వానాలు అందజేసినారు. ఫిబ్రవరి 22 తేదీ బుధవారం 10-00 గంటలకు అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుంది..తప్పకుండా రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, మహిళా సంఘాలకు, న్యాయ వాదుల కు, ప్రజాసంఘాల నాయకులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, రచయితలకు, మేధావులకు, ఉద్యమ నేతలు హాజరుకావాలని వారి పిలుపునిచ్చారు.

పాస్టర్ల సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఐక్య ఆరాధన చర్చి జయనగర కాలనీ కడప నందు పాస్టర్ మాణిక్యం ఆధ్వర్యంలో మూడు రోజులు పాస్టర్లు సదస్సు జరిగింది. అమేజింగ్ ఫాంట్స్ దానియేలు ప్రవచనం తెలియ జేయడానికి తర్ఫీదు ఇచ్చారు. ఈ సమావేశంలో విజయవాడకు గంటా ఎలీషా బెంగళూరు రాబర్ట్, రాబిన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పెనుబాల ఓబులేసు వైఎస్సార్, కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ కోటపాటి కానగలహేమంత్ కుమార్, ఫరూక్, అనిల్ తేజ కిశోర్ పాల్గొన్నారు.

వైభవంగా గవిమల్లేశ్వరుడి గ్రామోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ దుర్గా గవి మల్లేశ్వరస్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని చైర్మన్ పినిపోలు రాఘవేంద్రప్రసాద్ తెలిపారు. అమ్మవారిశాల నుండి పురవీధుల్లో ప్రత్యేక అలంకారంలో, మేళ తాళాలతో గ్రామోత్సవంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పినిపోలు నారాయణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్ల కుంట రాజారావు,ఉపాధ్యక్షుడు బచ్చు సుబ్బారావు, ఆర్యవైశ్య యువ జన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరిక్రిష్ణ,సభ్యులు శ్రీరామ్,శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజయోగం ద్వారా సుఖశాంతులు

విశాలాంధ్ర-పులివెందుల: రాజయోగ అభ్యాసం ద్వారా సంపూర్ణ సుఖశాంతులు పొందవచ్చని బ్రహ్మకుమారి ఈశ్వరీయ ఓంశాంతి రాధికా అక్కయ్య తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్థానిక మిట్ట మల్లేశ్వర కళ్యాణ మంటపం నందు శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శనలో, 3లింగాలను ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, రంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధికా అక్కయ్య మాట్లాడుతూ స్వయం భగవంతుడు ఈ భూమి పై అవతరించిన రోజు కాబట్టి ఈ రోజుని శివజయంతిగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. పరమాత్మ ఈ సమయంలో రాజయోగ అభ్యాసం ద్వారా సంపూర్ణ సుఖశాంతులు పొందే మార్గాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ యోగ అభ్యాసాన్ని సాధన చేసి భగవంతుడు ఇచ్చే వారసత్వాన్ని పొందగలరని అక్కయ్య కోరారు.

అనాధలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: సమాజంలోని అనాధులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి గాలి వెంకట రమణ 11 వ వర్ధంతి సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి ఏటా తన తండ్రి జ్ఞాపకార్థం అనాధలకు అన్నదానం నిర్వహించడం, వారికి అండగా నిలుస్తున్నానన్నారు. సమాజం పట్ల, అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన భాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. సుష్మా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. సునీల్ కుమార్, పసుపులేటి నాగేంద్ర,అతికారి ప్రసాద్,పద్మ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డికి ఇంటింటా ప్రచారం పోన్నోలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చెమ్ముమీయ పేట, రాయలసీమ ఐటిఐ టీటుకూరు బాలాజీ నగర్‌లలో ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్ రెడ్డికి మద్దతుగా శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్ముమియా పేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి) ఆయన సతీమణి సుమిత్ర రెడ్డి, జయసింహరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను కోరారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-కడప క్రైం : కడప నగరంలో 19 న ఆదివారం నిర్వహించనున్న ఎస్.ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్.పి అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్.పి పత్రికా ప్రకటన విడుదల చేశారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకూ జరగనుంది. పరీక్షల సమయం కంటే ముందు గంట నుండీ అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని... నిర్ణీత సమయానికి ఒక నిముషం ఆలస్యంగా వచ్చినా అనుమతించరని అభ్యర్థులు గమనించాలని ఎస్.పి అన్బురాజన్ ఐ.పి.ఎస్ సూచించారు. కడప జిల్లాకు సంబంధించి కడప నగరంలో ఏర్పాటు చేసిన 11 పరీక్షా కేంద్రాలలో మొత్తం 9540 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని జిల్లా ఎస్.పి తెలిపారు. 11 కేంద్రాలను నాలుగు రూట్లుగా విభజించి బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తీసుకురావాలి... దీంతో పాటు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఒరిజినల్ తీసుకురావాలి.

నిత్యపూజ కోనలో ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : మహాశివరాత్రి పర్వదిన నేపథ్యంలో నిత్యపూజ కోనలో బందోబస్తు ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా ఎస్.పి అన్బురాజన్. వేలాదిగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తుల క్షేమమే లక్ష్యంగా పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి, భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాలి నడకన స్వయంగా అటవీ ప్రాంతంలో తిరుగుతూ బందోబస్తుపై పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. వాహానాలలో భక్తులు భారీగా తరలి రావడంతో ట్రాఫిక్ జామ్... స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అన్నదాన పరిసరాలు, క్యూ లైన్లు, బారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

నారాయణుడి ఆలయంలో పరమేశ్వర కళ్యాణం

విశాలాంధ్ర - కమలాపురం : శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్య కళ్యాణ దేవతామూర్తులుగా వెలిసిన వైయస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం శనివారం రాత్రి అత్యంత వైభవంగా కనులపండుగ జరగనుంది. శనివారం రోజు రాత్రి 7:15 నిమిషములకు మాఘమాస బహుళ చతుర్దశి మహాశివరాత్రి ఘడియలు ప్రారంభమవుతుండడంతో ఈ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు రాత్రి 7 గంటల నుండి ప్రారంభించనున్నారు. మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి నిత్య కళ్యాణ దేవత మూర్తిగా వెలిసిన ఈ ఆలయంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించడం చాలా గొప్ప విశేషంగా చెప్పుకోవచ్చు హరిహరాదులకు నిత్య కళ్యాణం జరిగే ఈ ఆలయంలో శివరాత్రి రోజున పార్వతీ పరమేశ్వర కళ్యాణం ఉత్తరాయణ పుణ్యకాలంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆలయ నిత్య కళ్యాణ మండపాన్ని వాళ్లతో కనులవిందుగా అలంకరించారు. అలాగే దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఉన్నటువంటి స్ఫటిక లింగానికి వైదూర్య శివలింగానికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయనున్నారు. ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సేవకుల నిర్వహణలో శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లు జరిగాయి. భక్తి ప్రపత్తులతో ఆలయాన్ని దర్శించుకుని పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

ఆర్జేడి ప్రతాప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజాస్వామ్య విలువలను పాతరవేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అడ్డదారులను తొక్కుతున్న ఆర్జేడి ప్రతాప్ రెడ్డిపై ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త కాల్వ బ్రహ్మం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆర్జేడి ప్రతాపరెడ్డి అధికారిగా కాకుండా అధికార పార్టీ ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయు లను భయభ్రాంతులకు గురిచేయడం కడప కర్నూలు అనంతపురం జిల్లాలో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఉండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అధికార పార్టీ ఎన్నికల ఏజెంటుగా ఉన్న ఆర్ జెడ్ ప్రతాపరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించినప్పటికీ లెక్కచేయకుండా అహంభావంతో హెచ్ఎంలతో ప్రభుత్వ ఉపాధ్యాయులతో రహస్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జాతీయ బృందం

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జాతీయ వైద్య బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. బృందం సభ్యులు ప్రభాకర్‌గుప్తా, జయప్రకాష్‌లు పీహెచ్‌సీలోని వార్డులు, ఓపీ విభాగం, లేబర్‌రూము, ఫార్మసీ విభాగం ల్యాబొరొటరీ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందించే విభాగాలు బాగున్నాయని, ఇదే విధానాన్ని కొనసాగించాలని వైద్యాధికారి సుభాషిణికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కల్యాణ్‌దినకర్, సీహెచ్ఓ శివరామ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రాజయోగం ద్వారా సుఖశాంతులు

విశాలాంధ్ర-పులివెందుల: రాజయోగ అభ్యాసం ద్వారా సంపూర్ణ సుఖశాంతులు పొందవచ్చని బ్రహ్మకుమారి ఈశ్వరీయ ఓంశాంతి రాధికా అక్కయ్య తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్థానిక మిట్ట మల్లేశ్వర కళ్యాణ మంటపం నందు శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శనలో, 3లింగాలను ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, రంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధికా అక్కయ్య మాట్లాడుతూ స్వయం భగవంతుడు ఈ భూమి పై అవతరించిన రోజు కాబట్టి ఈ రోజుని శివజయంతిగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. పరమాత్మ ఈ సమయంలో రాజయోగ అభ్యాసం ద్వారా సంపూర్ణ సుఖశాంతులు పొందే మార్గాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ యోగ అభ్యాసాన్ని సాధన చేసి భగవంతుడు ఇచ్చే వారసత్వాన్ని పొందగలరని అక్కయ్య కోరారు.

వైభవంగా గవిమల్లేశ్వరుడి గ్రామోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ దుర్గా గవి మల్లేశ్వరస్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని చైర్మన్ పినిపోలు రాఘవేంద్రప్రసాద్ తెలిపారు. అమ్మవారిశాల నుండి పురవీధుల్లో ప్రత్యేక అలంకారంలో,మేళతాళాలతో గ్రామోత్సవంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పినిపోలు నారాయణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు,ఉపాధ్యక్షుడు బచ్చు సుబ్బారావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరిక్రిష్ణ,సభ్యులు శ్రీరామ్,శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

మార్మోమోగిన శివనామస్మరణం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో వెలసిన శివాలయాలల్లో శివనామస్మరణం శనివారం మార్మోమోగింది, మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకుల జామున నుంచే శివుడిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. మండలంలోని లింగాల వనంబావి వద్ద సిద్దలింగేశ్వరాలయం, పార్నపల్లె సమీపంలోని కోనమల్లేశ్వరాలయం, లింగాల ఆవదూత జడలయ్యస్వామి ఆలయం వద్ద భక్తుల కోలాహలం కనిపించింద. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

విశాలాంధ్ర కమలాపురం : మండలంలోని గంగవరం గ్రామంలో శివరాత్రిని పురస్కరించుకొని ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కమలాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి దంపతులు హాజరయ్యారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ఆయన సతీమణి ఇద్దరు కలిసి కళ్యాణ మహోత్సవంలో వేదపండితుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందే గ్రామ పెద్దల మర్యాదపూర్వకంగా శాలవాలు పూలదండలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ ప్రజలు, లేటపల్లి జనార్దన్ రెడ్డి, శివారెడ్డి, కోగటం మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: మండల పరిధిలోని ఇ.కొత్తపల్లె పంచాయితీలో గల మోట్నూతల పల్లె గ్రామంలో వెలసిన కోనగవేశ్వరస్వామి ఆలయ సమీపంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మొదట గణపతి పూజతో శివరాత్రి వేడుకలు ప్రారంభించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రాంతపు దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వాహకులు ముచ్చుకుంట శ్రీలత, ఓబుల్ రెడ్డి దంపతులు ప్రారంభించారు ఈ పోటీలల్లో వేంపల్లికి చెందిన గాజుల పేట రమణ మొదటి బహుమతిగా రూ.25వేలు, అలాగే రెండో బహుమతి ఆత్మకూరు జేపీఎం బ్రదర్స్ అలాగే మూడో బహుమతిగా చిన్న పుల్లారెడ్డి రూ.15వేలు, నాల్గవ బహుమతిగా ముదిగుబ్బకు చెందిన కోట్ల రమణ రూ.10వేలు, బహుమతిగా పోలన్న సిద్దాపురం ఆత్మకూరు మండలం రూ.8వేలు, ఇక ఆరో బహుమతిగా గుంతకల్లుకు చెందిన దంజర్ల దేవయ్య రూ.5వేలు, ఏడవ బహుమతి వీరాంజనేయులు గెలుచుకున్నారు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. సాయిబాబా కాన్సెప్ట్ స్కూల్ చిన్నారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారుస్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతం నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలిరావడంతో కోనగవేశరస్వామి ఆలయం కిక్కిరిసింది.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర-పులివెందుల: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పులివెం దుల నియోజకవర్గంలోని దాదాపు అన్ని శివాలయాలు శనివారం భక్తులతో పోటెత్తాయి. శివుడి దర్శ నం కోసం భక్తులు వేకువ జామున నుంచే క్యూకట్టారు. శివభక్తులు శివుడికి అర్చనలు చేయించారు. గతంలో కరోనా మహమ్మారి కారణంగా శివరాత్రి వేడుకలు అంతంత మాత్రంగానే జరిగాయి. ఈ దఫా ఎలాంటి లాక్‌డౌన్‌లను ప్రభుత్వం విధించకపోవడంతో భక్తులు ఆనందోత్సవాల నడుమ వేడుకలు నిర్వహించుకున్నారు. చాలా ఆలయాలల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కొన్ని ఆలయాల వద్ద భక్తుల కాలక్షేపం కోసం హరికథా, రంగస్థల నాటక ప్రదర్శనలు, భజనలు తదితర భక్తి కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వరాలయం, మండల పరిధిలోని కోనగవేశ్వరస్వామి ఆలయం, పంచలింగాలకోన, గుండాలకోన, అలాగే లింగాల మండలంలోని వనంబావి శివాలయం, కోనమల్లేశ్వరస్వామి ఆలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవక్షేత్రం, భూమయ్యగారిపల్లె గ్రామంలో వెలసిన నాగమల్లేశ్వరాలయం, వేంపల్లె మండలంలోని గవిమల్లేశ్వరాలయం, చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో వెలసిన శివాలయం, సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీ పరిధిలోని భానుకోట సోమేశ్వరక్షేత్రం, తొండూరు మండలంలోని కన్యకచెలిమి, దేవరకోన ఆలయాలల్లో భక్తుల కోలాహలం కన్పించింది. కరోనా వంటి మహమ్మారి దదిదాపుల్లోకి కూడా రాకుండా చూడాలని, అలాగే సకల సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు పరమశివుడిని వేడుకున్నారు.

లంకమల్లేశ్వరస్వామిని దర్శించుకున్న రితీష్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-బద్వేల్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం బద్వేల్ మండలంలోని శ్రీలంకమల్లేశ్వర స్వామిని దర్శించుకొని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు రితీష్‌కుమార్‌రెడ్డి, సతీమణి శ్రీమతి లీలా కైవల్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, వెంగల్‌రెడ్డి, టీవీఎస్ రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శివాలయాలను సందర్శించిన పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య మండలంలోని వరికుంట గ్రామంలో వెలసిన అతి పురాతన శివాలయంతో పాటు అట్లూరు క్రాస్‌రోడ్డులోని శ్రీ అవధూత అబ్బిరెడ్డిస్వామి ఆలయంతో పాటు పలు శివాలయాలను సందర్శించారు. ఇంటి ఇలవేల్పు అయిన అవధూత అబ్బిరెడ్డిస్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా పోతిరెడ్డి రెడ్డయ్య సతీమణి మండల మాజీ ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మతో పాటు వారి తండ్రి రిటైర్డు వీఆర్ఓ అబ్బిరెడ్డి, సతీమణితో పాటు మనువరాళ్లు చంద్రిక (ఎంబిబిఎస్), మనోజ్‌కుమార్‌రెడ్డిలు ఆలయంలో జరిగిన ప్రత్యేకపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ పరమేశ్వరున్ని వేడుకోవడంతో పాటు ప్రజలు పాడిపంటలతో కళకళలాడుతూ చల్లంగా చూడు స్వామి అంటూ అబ్బిరెడ్డిస్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పొత్తపి నరసింహ, అగ్రహారం నరసారెడ్డి, వరికుంట సర్పంచ్ రమణ, సుబ్బరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, శీను, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మస్వరూపం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకలిగొన్న వారికి అన్నం పెడితే పరమశివునికి అన్నం పెట్టినట్లు అని ఆహారంతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మహాశివరాత్రి సందర్భంగా కడప-చెన్నై ప్రధాన రహదారిలోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు భక్తుల ఆర్థిక సాయంతో పెద్దఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎక్సైజ్ సీఐ అంగదాల వెంకటసుబ్బయ్య, వైసీపీ యువ నాయకులు మేకపాటి నందకిశోర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా యాత్రికులకు, శివభక్తులకు అన్నదానం చేయడం శుభసూచికమన్నారు. అనంతరం శివాలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య మాట్లాడుతూ ఈ అన్నదానానికి ఆర్థికంగా సహకరించిన దాతలు వైసీపీ మండల నాయకులు కట్టా నారాయణ, కర్నూలు ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, స్థానిక తాహసీల్దార్ శ్రీనివాసులురెడ్డి, మేకపాటి శివప్రసాద్‌రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, ఒంటిమిట్ట మండల ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, వైసీపీ ఒంటిమిట్ట మండల ఉపాధ్యక్షురాలు బోగా గీత (కొత్తమాధవరం), మండల విద్యాధికారి ఈశ్వరయ్య, టీడీపీ యువ నాయకులు తుమ్మలకుంట ఈశ్వరయ్య, నరసన్నగారిపల్లె రామసుబ్బయ్య, వెంకటాయపల్లె ఓబయ్య, నడింపల్లె అరటికాయల వ్యాపారి భాస్కర్‌రెడ్డి, ఆకేపాటి శివారెడ్డి, చేలూరు శేషారెడ్డి, సిగె భాస్కర్‌రెడ్డి, సిగె సుబ్బారెడ్డి, చెంచుగారిపల్లె ఎర్రబల్లె సుబ్బారెడ్డి, గుర్రంకొండు సుధాకర్, గుర్రంకొండు భాస్కర్, చెంచుగారిపల్లె ఈశ్వర్‌రెడ్డి, సిగె రమణారెడ్డి, బేల్దారి వెంకటేష్, బేల్దారి సుబ్బారెడ్డి, కొమ్మినేని మల్లి, మలకాటపల్లె ఓబయ్య (మర్చంట్) సహకరించారు. ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.వారందరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఒంటిమిట్ట శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వరుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షులు మామిడి శ్రీనివాసులు, టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి బిపి రమణ, మలకాటపల్లె గంగిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆదెన సుబ్బారెడ్డి, యనమదల కిరణ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, రవిరాజు, కత్తి అయ్యవారయ్య, పెద్దఎత్తున రాజకీయ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నగరంలోని రెండవ డివిజన్ వైయస్సార్ లేబెట్ కొండపైన వెలిసిన శివాలయంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నట్లు రెండవ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష హాజరై మాట్లాడుతూ మహా శివ రాత్రి సందర్భంగా ఆ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15 డివిజన్ ఇంచార్జి వీరారెడ్డి, మూడో డివిజన్ ఇన్చార్జి సుదర్శన్ రెడ్డి, 50వ డివిజన్ ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, చుట్టుపక్క గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వామి సన్నిధిలో పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: సమాజంలోని అనాథులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపై ఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి గాలి వెంకట రమణ 11 వ వర్ధంతి సందర్భంగా అనాథవృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు. గత 25 ఏళ్ల నుంచి మధర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం నిర్వహిస్తూ.. విశేష సేవలు అందిస్తున్న నిర్వాహకుడు వెంకట సుబ్బయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. సుష్మా, ఎన్. సునీల్ కుమార్, పసుపులేటి నాగేంద్ర, అతికారి ప్రసాద్,పద్మ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రోడ్డుషోను అడ్డుకోవడం అప్రజాస్వామికం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నానా చంద్రబాబు నాయుడు రోడ్డుషోను అనపర్తిలో పోలీసులు అడ్డు కోవడం అప్రజాస్వా మిక చర్య అని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి వెల్లడించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రోడ్ షో ను పోలీసులు అడ్డుకొన్నందుకు నిరసనగా శనివారం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డు ర్యాలీ నిర్వహించారు. అలాగే సైకో పోవాలి సైకిల్ రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైకాపా ప్రభుత్వ ఆరాచాకాలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, ఉపాధ్యక్షుడు వీరభద్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల అల్లాబక్షు దక్కా రమేష్, గొగుల మల్లికార్జున, యుగంధర్, యూనిట్ నెంబర్ గిరిధర్ రెడ్డి మడక శ్రీను, మైనార్టీ కార్యదర్శి సైపుల్లా, రామాంజనేయులు, ఈశ్వరయ్య మారుతీ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని శిల్పా రామంలో శనివారం సాయం త్రం శివరాత్రి పర్వదిన సంద ర్భంగా పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పులివెందుల ఫాతిమా మెడికల్ స్టోర్, సియోనుపురం పాలగిరి ప్రదీప్ (పి. అర్) వారి సౌజన్యంతో వేల్పుల అంకాలమ్మ మెమోరియల్ హైస్కూల్ శ్రీ చిట్టి డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో జానపదయి వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భరత వేదముగ నిరత నాట్యముగ కదిలిన పదమిది ఈశ, దాని కుడీ భుజం మీద కడవా హే రంజితమే రంజితమే వయసు వాస్తు రంజితమే, బృందావనం నుంచి కృష్ణుడు వచ్చాడే వచ్చాడే కృష్ణుడు వచ్చాడే , జై బాలయ్య జై బాలయ్య.. ,నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బుట్టబొమ్మా బుట్టబొమ్మా నన్ను సుట్టుకుంటివే తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింపజేశాయి.

కనుల పండగగా మహాశివరాత్రి ఉత్సవాలు

వైభవంగా బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం- కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఈనెల 17 నుండి, 21, తేదీ వరకు వైభవంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుండి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సుప్రభాత నామ సంకీర్తనం ఉపనీషత్, పారాయణం 8, గంటలకు అభిషేకాలు, మహాన్యాస పూర్వకఏకాదశ రుద్రాభిషేకం సహస్ర నామ ర్చనబలిహరణం 12గంటలకు దీక్ష బంధనాలంకారోత్సవం శాశ్విత ఉభయదాతలు పెనగమూరి చిన్న సుబ్బరాయుడు వీరి ధర్మపత్ని రాజ్యలక్ష్మి దొనకొండ ఆర్, యన్ , ప్రకాశం జిల్లా, 2గంటలకు నామసం కీర్తన భజన 4, గంటలకు గుడి ఉత్సవం, శాశ్విత ఉభయదాతలు శ్రీ యం నరసింహనాయుడు, వీరి ధర్మపత్ని, కీర్తిశేషులు లైలమ్మ జ్ఞాపకార్థం నెడంబరము గ్రామం తిరుత్తణి, తిరువళ్ళూరు జిల్లా, తమిళనాడు, సాయంత్రం 6, గంటలకు ఉపన్యసం కంది మల్లయ్య పల్లి పుర సంస్థాన, ఆస్థాన కవినిగమాగమకళాకోవిద మహా మహపాధ్యాయడ., డా.పెద పాటి, నాగేశ్వరరావు రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య వేదమంత్రాలతో అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు శ్రీమాతా గోవింద మాంబ కళ్యాణ మహోత్సవాలకు వైభవంగా నిర్వహించారు కళ్యాణ ఉభయ దాతలు తాటిగొట్ల సూరమ్మ గారిచే నిర్మించబడిన కళ్యాణ మండపము నందు తాటిగొట్ల నారాయణరెడ్డి వీరారెడ్డి, పెద్ద పుత్త కడప జిల్లా ఆదివారం ఉదయం తెల్లచం నుండే సుప్రభాతం సహస్ర ,నామసం కీర్తనం, ఉపనిషత్, పారాయణం , అభిషేకం, సహస్ర నామార్చన బలిహరణ, నవగ్రహ హెూమములు, 10గంటలకు, మోహిని అలం కారోత్సవంము,12, గంటలకు నామసంకీర్తన భజన పారాయణ రాత్రి, 9 గంటలకు, నంది ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు దేవదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆలయం,ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారి పర్యవేక్షణలో మఠం ఆలయం, మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక చలవపందిళ్లు, భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణ దీపాలు, ఏర్పాట్లు చేశారు రాష్ట్రాల నలమూడి నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అవార్చన సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మైదుకూరు డిఎస్పి, వంశధర్ గౌడ్, మైదుకూరు రూరల్, సిఐ,నరేందర్ రెడ్డి బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, కిషోర్ కుమార్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి సహాయ సహకారాలతో ఉత్సవాలు విజయవంతంగా కొనసాగించారు.

అన్నమయ్య జిల్లా

ప్రతిపక్షం గొంతు వినిపిస్తే ఉలిక్కిపాటు ఎందుకు...?

టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్:: వైసీపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన లాంటి మాటలకు అర్థం తెలియదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ మండిపడ్డారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్‌జే వెంకటేష్ మాట్లాడారు. అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అడుగడుగునా పోలీసులు అడ్డుకొని ఇబ్బందులు సృష్టించడంపై జగన్మోహన్ రెడ్డి తన తాత రాజారెడ్డి రాజ్యాన్ని అమలు చేస్తూ అంబేద్కర్ రాజ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని విమర్శించారు.ప్రజా పక్షం వహిస్తూ మాట్లాడే ప్రతిపక్షాలను నిలువరించడమే పరిపాలన అని వైసీపీ ముఖ్యమంత్రి భావిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకున్న విధానం ప్రభుత్వ నిరంకుశ పోకడలను తెలియచేస్తోందన్నారు. సభకు అనుమతి ఇచ్చిన పోలీసులే రద్దు చేసి అడుగున అడ్డు కావలసిన వచ్చిందంటే వారిపై పాలకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అనపర్తిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అన్ని శాఖల మంత్రి సజ్జల ఆదేశాలతో పోలీసుల ద్వారా చేయిస్తున్న చర్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, వట్టికొండ వెంకటేష్, విజయమ్మ పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - రామాపురం: రామాపురం మండలం హసనాపురంలోని మూల స్థానేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేశారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువతో శ్రీకాంత్ రెడ్డిని సన్మానించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బహుళ చతుర్దశి నాడు శివుడు లింగోద్భవుడైన శుభ సమయమే మహా శివరాత్రి పర్వదినమన్నారు.శివనామ స్మరణం సకల పాపహరణమన్నారు. పంచాక్షరి పఠనం శ్రేయోదాయకమన్నారు.శివ పార్వతుల కళ్యాణం లోకానికి శుభాలు అందించడంతో పాటు చక్కని ఆదర్శాన్ని చాటుతుందన్నారు.శివుడు అర్ధనారీశ్వరుడని,ఆదర్శ దాంపత్యానికి నిదర్శనమన్నారు. మహాశివరాత్రి నాడు పాటించే జాగరణ నిరంతర చైతన్యానికి సంకేతమన్నారు.శివ పార్వతుల కృపవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి, చలమారెడ్డి సివి సుబ్బారెడ్డి ఆంజనేయ రెడ్డి నాగేంద్రరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నేత పాత్రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చీకటి చంద్ర, చిన్న సిద్దయ్య, మాజీ కో ఆప్షన్ హాజీమ్, పప్పిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని అనపర్తిలో ఆపడం అవివేకం

తెలుగుదేశం ప్రభంజనాన్ని ఆపలేరు
టీడీపీలోకి పలు గ్రామస్తులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక
నారా లోకేష్ యువ గళంపాదయాత్ర,సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-పీలేరు: అనపర్తిలో చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడం అవివేకమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంపై మండిపడ్డారు.సభకు అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి చివరి క్షణంలో రద్దు చేయడం, వాహనాలు అడ్డుపెట్టడం పోలీసులను చంద్రబాబు నాయుడు అడ్డు తొలగండి అంటూ చెప్పినా పోలీసులు ససేమిరా అంటూ స్పందించక పోవడం దారుణమని దుయ్యబట్టారు.పోలీసు వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం పావులుగా వాడుకొంటూ టీడీపీ కార్యక్రమాల్ని అడుగడుగునా అడ్డుకోవడం హాస్యా స్పదంగా ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు. అనంతరం పీలేరు నియోజకవర్గం మూడు రోజుల పాటు జరిగే పాదయాత్ర సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు అనుబంధ సంఘాలు అందరూ పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ,అనపర్తి లో వైసిపి నాయకులు,పోలీసుల తీరు చూసి ప్రజలు గమనిస్తున్నారని, పోలీసులే ధర్నాకు దిగడం వ్యవస్థ దిగజారడం పోలీసు వ్యవస్థకే మచ్చ అన్నారు.మీరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా చంద్రబాబు నాయుడు లక్ష్యం ఒకటేనని అనుకున్నది సాధించడంఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని అభివర్ణించారు.ఆయన నమ్ముకున్న సిద్ధాంతాలు, ఆయన పట్టుదల రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడమే ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నారని అన్నారు.కేవలం యువత చేతిలో ఉన్న సెల్ ఫోన్ ద్వారా కార్యక్రమాన్ని నడపడం సాహసం అన్నారు.వైకాపా ప్రభుత్వానికి అరిపోయే దీపానికి వెలుగు ఎక్కువైనట్లు ఆఖరి దశలో వైకాపా ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మైనర్ బాలుడు బలవర్మణం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని బస్టాండు వద్ద ఓ హెూటల్ నందు పనిచేస్తున్న మైనర్ బాలుడు శనివారం వురి వేసుకొని బలాన్మరణం పొందాడు. వివరాలలోకి వెళితే ఒరిస్సా వాస్తవ్యుడైన విజయ్‌కుమార్ (13) అను మైనర్ బాలుడు తల్లి మృతి చెందగా, తండ్రి వేరొకరితో పెళ్ళి చేసుకొని కొడుకు వదిలేయడం జరిగింది. దీనితో మృతుని అక్కా బావ నందలూరులో ఒరిస్సా ప్రాంతానికి చెందిన వారి హెూటల్ వద్ద పనిలో చేర్పించారు. అయితే మృతునికి మోటారు వాహనాలు నడపడంలో ఆసక్తి వుండడంతో శనివారం హెూటల్ యజమాని లేని సమయంలో మోటారు వాహనాన్ని నడుపుతుండగా తోటి పనివారు అతనిని మందలించి వాహన బీగాలను తీసుకోవడంతో మనస్థాపానికి గురైన విజయ్ కుమార్ సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఎవరూ లేని సమయంలో వురి వేసుకున్నట్లు ఏఎస్ఐ శంకర్ నాయక్ తెలపారు. మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

శివనామస్మరణలతో మార్మోగిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర-చిన్నమండెం :మండలంలోని ప్రముఖ శైవక్షేత్రాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని శివనామస్మరణలతో మార్మోగాయి. మంగళవారం మాఘ మాసం శుద్ధ చతుర్దశి పర్వదినం పురష్కరించుకుని పలు శివాలయాలలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేకువజామునే ఆలయాల అర్చకులు శివాలయాల్లో శివలింగస్వరూపుడినికి పలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల సందర్శనకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. పలు ఆలయాలలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించి భక్తాదులకు అన్నదానం చేశారు. అదే విదంగా జెడ్పీ మాజీ వైసచైర్మన్ దేవనాథరెడ్డి పడమటికోనలో వెలిసియున్న శ్రీ గవి మల్లీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొని భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.

శివనామ స్మరణతో మార్మోగిన శివాలయం

విశాలాంధ్ర-చిట్వేలి : మహా శివరాత్రి శుభ సందర్భముగా మండలంలోని స్థానిక శివాలయం నక్కలపల్లి శివాలయం గుడ్లవారి పల్లి అక్క దేవతల దేవస్థానం నందు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం ఫల పంచామృతాభిషేకం మహా మంగళహారతి మంత్రపుష్పం ఆశీర్వచనం తీర్థప్రసాద వినియోగం స్వామి వారికి విభూది అలకారం అమ్మవారికి స్వర్ణ ముత్యాలతో అలంకారం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు శ్రీ భువనేశ్వరి శ్యామలంబ సమేత సోమేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం ఫల పంచామృత అభిషేకం. మహా మంగళహారతి మంత్రపుష్పం ఆశీర్వచనం నిర్వహించారు. ఈ సంధర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హత్యరాల బ్రహ్మోత్సవాలు - శివనామ స్మరణలతో మోగిన శైవ క్షేత్రం

జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
త్రేతేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖ నేతలు - అధికారుల సమిష్టి కృషితో భక్తులకు అన్ని ఏర్పాట్లు
డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

విశాలాంధ్ర -రాజంపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన హత్యరాలలో శనివారం శ్రీ శ్రీ శ్రీ కామాక్షి సమేత త్రే తేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామునే జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం కోసం క్యూలైన్లో ఎగబడ్డారు. ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు అడుగడుగునా దాతలు త్రాగునీటి ప్యాకెట్లను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డిఎస్పీ శివ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దాతలు భారీగా అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పనిచేస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తున్నారు. బహుదానది వద్ద స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తుని ఏర్పాటు చేశారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ నేతలు:

అత్తిరాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షి సమేత తేతేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి మదనమోహన్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి రెడ్డి, నందలూరు వైఎస్ఆర్సిపి నాయకులు మేడా విజయ భాస్కర్ రెడ్డి, యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి లకు ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి సాంప్రదాయపద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

అధికారుల సమిష్టి కృషితో భక్తులకు అన్ని ఏర్పాట్లు:

రాజంపేట సబ్ కలెక్టర్ పర్వాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు అత్తిరాల బ్రహ్మోత్సవాల్లో పాల్గొని జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, పారశుద్యం తదితర అన్ని వసతులను కల్పించారు. రాజంపేట తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి పర్యవేక్షణలో రెవిన్యూ సిబ్బంది విధులను నిర్వర్తిస్తున్నారు.

భారీ బందోబస్తు ఏర్పాటు:

బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్తిరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. దొంగతనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా భక్తులకు అవగాహన కల్పిస్తున్నారు. రూరల్ సీఐ పుల్లయ్య, ఎస్సై భక్తవత్సలం ఆధ్వర్యంలో ట్రాక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అన్నదానం:

అత్తిరాల బ్రహ్మోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పట్టణ కేంద్రానికి చెందిన టిడిపి యువ నాయకులు హరీష్ కుమార్ ఆధ్వర్యంలో తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వీరితోపాటు మరికొందరు కూడా అన్నదాన కార్యక్రమాలను, త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు సహాయ సహకారాలు అందించారు.

శివనామ స్మరణలతో మ్రోగిన హత్యరాల:

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అత్తిరాల శైవ క్షేత్రం శివనామ స్మరణతో మ్రోగింది. తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో ఎగబడ్డారు. చిన్న పెద్ద అనే తారతమ్య బేధం లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి కానుకలను చెల్లించుకున్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని శివ రామాల యంలో శనివారం అత్యంత వైభవంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా శివ కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కల్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శివరామలయం కు తరలివచ్చిన భక్తులు కల్యాణం అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి మహాప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఆలయ నిర్వాహకులు వీరయ్య, నాగార్జున, మల్లికార్జున లు ఏర్పాటు చేశారు.

సర్పంచ్ సేవలు అమోఘం

-మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా సేవలు అమోఘమని వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పీలేరు సర్పంచ్ హబీబ్ భాషతో కలసి ఆయన పలు పనులపై ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. వీధిలైట్లు,కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో స్టేజ్ కోసం నిర్మాణం కోసం పైప్ లైన్లు, డ్రైనేజీలు అలాగే మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న ఏపీఐఐసీ నిరుపేదలకు కేటాయిస్తున్న స్థలాల పరిశీలన పలు అభివృద్ధి కార్యక్రమాలపై జీవి శ్రీనాథ్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసులో చిన్నవాడైనా పీలేరు సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తనదైన శైలిలో రాష్ట్ర మంత్రి,ఎంపీ,పీలేరు శాసనసభ్యులతో సంప్రదించి వారి దృష్టికి తీసుకెళ్లి అధికారులతో సంప్రదించి పంచాయతీ అభివృద్ధి కొరకు హబీబ్ భాషా కృషి చేస్తున్నారని కొనియాడారు.

శివపార్వతుల కళ్యాణోత్సవంలో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శనివారం శైవ క్షేత్రాలన్నీ భక్త జన సందోహంతో కిక్కిరిసాయి. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని టీటీడీ మాజీ సభ్యులు, టీడీపీ నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పలు శైవక్షేత్రాలలో జరిగిన శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. పాత రాయచోటిలోని అగస్త్యేశ్వరాలయం, దిగువఅబ్బవరం కమ్మపల్లెలోని శివాలయం, శిబ్యాల గ్రామం మల్లాయకొండ శివాలయాలలో ప్రసాద్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చేపట్టిన జాగరణ కార్యక్రమానికి పలు సాంస్కృతిక, బాజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరింపజేశారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లి కస్తూర్బా పాఠశాల సమీపంలోని నామాల గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నూతన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మద్దిలేవుల గ్రామం అప్పలరాజు గారి పల్లి వాస్తవ్యులు అనంత రాజు కుటుంబ సభ్యులు శనివారం మహాశివరాత్రి నాడు 10,116 రూపాయల విరాళాన్ని అయ్యప్ప స్వామి ట్రస్ట్ సభ్యులు పోలీస్ గంగరాజు, వెంకటేష్ గురుస్వామి, కదిరి నాగేంద్ర బాబు, యాగంటి సుధీర్, కొండూరు గంగరాజుల చేతికి అందచేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతల సహకారం మరువలేనిదని, ఇలాగే మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని శివాలయాలు శనివారం శివనామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. అటవీ ప్రాంతాలలో కొండకోనల్లో కొలువైన ఓబులవారిపల్లి మండలం, వైకోట పంచాయితీ పరిధిలో గుండాలకోన నీలకంతేశ్వరుడు, చిట్వేల్ మండల పరిధిలోని సిఎం రాచపల్లి పంచాయితీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ అమరలింగేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. భక్తులు విశేషంగా హజరై ఆది దంపతుల కల్యాణాన్ని తిలకించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన లక్షలాదిమంది భక్తులకు మహాశివరాత్రి పర్వదినం దివ్యానుభూతిని అందించింది. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చలువ పందిళ్ళు వేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద భక్తుల కోసం హరికథా కాలక్షేపం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసుల నిర్లక్ష్యం వలన ట్రాఫిక్ సమస్యలతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఫారెస్టు సిబ్బంది ఓవర్ యాక్షన్ చేశారు. దారి సౌకర్యం సక్రమంగా లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు.

కామాక్షి త్రేతేశ్వర స్వామిని సేవలో చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని హత్యరాల గ్రామంలో పర్యటించి మహాశివరాత్రి పర్వదినాన ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి అమ్మవార్లను ప్రముఖ విద్యావేత్త, టిడిపి సీనియర్ నాయకులు దర్శించుకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీర్థప్రద ప్రసాదాలు అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన స్వయంగా భక్తులకి అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో జీవించాలని ఆ పరమశివుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన వెంట టిఎన్ ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, పట్టణ తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, నియోజకవర్గ యువ నాయకులు హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బరాజు,శేషారెడ్డి, సూర్యనారాయణ రాజు,వినోద్ రెడ్డి,నాగేంద్ర, వెంకటేష్,కంఠ శివ, సురేంద్రనాయుడు, బుడెన్ సాహెబ్,రాజేష్ వర్మ, గురు పాల్గొన్నారు.

గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె కస్బాలో శనివారం మహాశివ రాత్రి సందర్భంగా దాత తిరుపతి నాగార్జునచే ఏర్పాటైన పంచలోహ విగ్రహ ప్రతిష్ఠలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. దువ్వూరి అంజనేయలు సోదరుల ఆధ్వర్యంలో జరుగుచున్న అన్నదానం,చాందినీ బండిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు నాఫభూషన్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, సత్య యాదవ్, చెన్నారెడ్డి, హరి. తదితరులు పాల్గొన్నారు.

మారుమ్రోగిన శివనామ స్మరణ

విశాలాంధ్ర-మదనపల్లె: బి కొత్తకోట మండలం లో శివరాత్రి పురస్కరించుకొని భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి శివనామ స్వరణతో మారుమ్రోగాయి స్థానిక దిగుబస్టాండులో వెలసిన శివాలయంలో ధ్వజరోహణంతో పూజలు ప్రారంభమయ్యాయి స్వామి నాగరాజు భక్తులకు ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు అలాగే కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శిల్పా రాజేంద్ర ఆధ్వర్యంలో బోళాశంకరుడు కి ప్రత్యేక పూజలు చేయించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు అదేవిధంగా మండలంలోని బీరంగి గూగుట్ట కోనలో వెలిసిన బండెన్న స్వామి ఆలయంలో వేల మంది భక్తులతో కిటకిటలాడింది బి కొత్తకోట మండలం తో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఇక్కడ 135 దేవత విగ్రహాలు ప్రతిష్టించడంతో భక్తులకు ఆకట్టుకున్నాయి ఇక్కడ ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయాలకు ప్రత్యేకించి విద్యుత్ దీపాలతో పూల మాలలతో అలంకరించారు

పీలేరులో టీ షాప్ లో టీడీపీ ప్రముఖ నేతలు

విశాలాంధ్ర-పీలేరు :- పీలేరు తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేతలు,హేమాహేమీలు టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి,జనం మెచ్చిన నేత,పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,అలాగే రాష్ట్ర కార్యదర్శి, పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డిలు పీలేరు పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం సేద తీర్చు కోవడానికి కార్యకర్తలతో కలిసి పట్టణంలోని పద్మావతి నగర్ లో టీ షాప్ లో ప్రత్యక్ష మయ్యారు.అందరితో కలిసి టీ తాగారు.అందరిని ఆప్యాయంగా పలకరించి లోకేష్ పాదయాత్రకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రానున్న ఎన్నికలలో టీడీపీ గెలుపుకు కృషి చేయాలని పీలేరు ప్రజలకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోరారు.

మామ పై అల్లుడు దాడి

విశాలాంధ్ర- మదనపల్లి రుర ల్: మామ పై అల్లుడు దాడికి పాల్పడ్డ సంఘటన మదనపల్లి మండలంలో జరిగింది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, ఆరోగ్యవరం తురకపల్లి కు చెందిన యెహెూవా 56 కుమార్తె శశికళను అల్లుడు రెడ్డి ప్రకాష్ కర్రతో కొడుతుండడంతో అడ్డుకున్నాడు. దీంతో ఆగ్రహించిన అల్లుడు భార్యను వదిలేసి మామ పై పైశాచికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.

శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత
త్రేతేశ్వర స్వామి దేవస్థానం
హత్యరాల, రాజంపేట మండలం, అన్నమయ్యజిల్లా
మహాశివరాత్రి
బ్రహోత్సవములు
19-02-2023
ఆదివారం
ఉ॥ 9.20 నుండి 10.30ని॥
లోపు కళ్యాణోత్సవం
20-02-2023
సోమవారం ఉ॥ 10 గంటలకు
బ్రహ్మరథోత్సవం
సీనియర్ కేటగిరి
బండలాగుడు పోటీలు
సోమవారం
మ॥ 2గం॥లకు
ఈ కార్యక్రమంలో
భక్తాదులెల్లరూ
విరివిగా పాల్గొని
శ్రీ స్వామివారి కృపకు
పాత్రులు కాగలరు.
శ్రీ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి
ఆలయ చైర్మన్ , హత్యరాల,
అన్నమయ్యజిల్లా

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: పురుగుమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పిటిఎం మండలంలో శనివారం చోటుచేసుకుంది. పిటీఎం ఎస్సై మధు రాముడు, మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పిటిఎం మండలం పులికల్లు పంచాయతీ జీవీ పల్లికి చెందిన గంగులప్ప కుమారుడు ఎం విశ్వనాథ 46 కుటుంబ సభ్యులతో గొడవపడి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు బాధితున్ని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలతోపాటు తల్లి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారు. ఘటనపై పిటిఎం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శివరాత్రి పండుగ రోజు విశ్వనాథ మృతితో మృతుని కుటుంబంలో విషాదం అలుముకుంది.

చిట్వేలి గుండాల కోనలో ఎన్‌సిసి విద్యార్థుల సేవ

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండలంలోని గుండాలకోనలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులచే భక్తులకు అవసరమైన సేవను అందించినట్లు ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు భక్తులకు అందించినటువంటి సేవను ప్రత్యక్షంగా వీక్షించినటువంటి మండల తహసిల్దారు పి. మురళి అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఎన్సిసి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు భక్తులకు మరింత సేవలు అందించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్‌బాబు కమిటీ సభ్యులు రవికుమార్ విద్యార్థుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ ప్రసాద్, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

నగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మహాశివరాత్రి సందర్భంగా నగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పొలిమేరుపల్లె సర్పంచ్ పోలిరెడ్డి సుజాత రెడ్డి, వైసీపీ మండల నాయకులు పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి లు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. పొలిమేరిపల్లి పంచాయతీ నగిరి కొండ ఆలయంలో వెలిసిన లక్ష్మీనరసింహస్వామికి వేద మంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్ చికిత్స కోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అంబులెన్స్ డ్రైవర్ గా సేవలు అందిస్తున్న రాయచోటి కి చెందిన సమి ఇటీవల పీలేరు దగ్గర రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం వేలూరు లో చికిత్స పొందుతున్నాడు. అతనికి మెరుగైన వైద్యం కోసం రాయచోటి లోని అమానత్ సేవా సొసైటీ అధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రూ 75510 నగదును సర్కాజి చేతికి అందించారు. ఈ సందర్భంగా అమానత్ ప్రసిడెంట్ జావిద్,హతావుల్ల లు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తూ సేవలు అందించడంతో పాటు కరోనా సమయంలో కూడా సమయానికి పేషంట్లను ఆసుపత్రికి తరలించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన సమీ త్వరగా కోలుకుని మళ్ళీ సేవలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. అనునిత్యం సమాజ సమాజ సేవకు తోడ్పడే వ్యక్తికి అలా జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిలాన్ హకీమ్, షరీఫ్, మీసేవ నామత్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మహాశివరాత్రి పర్వదినం సంధర్బంగా వేద పండితుల మంత్రోచ్ఛారణలు.మంగళ వాయిద్యాల.. భక్తుల శివనామ స్మరణల మధ్య మండల పరిధిలోని వివిధ శివాలయాలలో కనులవిందుగా రమణీయంగా శివ పార్వతుల కళ్యాణోత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పవిత్ర మాఘమాసంలో వచ్చిన మహాశివరాత్రి సంధర్బంగా శనివారం మండల కేంద్రమైన సుండుపల్లెలో ని విరూపాక్ష ఆలయం, తిమ్మాసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి, చింతల య్యగారిపల్లె సిద్దేశ్వర స్వామి, అగ్రహారం సిద్దేశ్వర స్వామి, కురవపల్లె మల్లిఖార్జున స్వామి, రాగిమనుబిడికి శంకర నాథస్వామి, బైరాగుట్ట భైరవేశ్వర స్వామి, గుట్టకాడ బలిజపల్లె శివాలయాలలో శనివారం ఉదయం సుప్రభాతం గణపతి పూజ ధ్వజారోహణం కార్యక్రమాలతో పాటు స్వామి అమ్మవార్లకు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం అనంతరం ఆలయాలలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలపై ప్రత్యేకంగా అలంకరించి కల్యాణానికి సిద్ధం చేసిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసి వేద పండితులు, అర్చక స్వాములు కళ్యాణ తంతు పూర్తి చేశారు. ఈ సంధర్బంగా భక్తుల శివ నమస్మరణలతో ఆలయాలు మారుమోగాయి. మండ లంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.

కళ్యాణ విందులు

శివ పార్వతుల కళ్యాణం అనంతరం ఆలయాలలో భక్తులకు దాతలు కళ్యాణ విందులు ఏ ర్పాటు చేశారు. సుండుపల్లెలో చెన్నంశెట్టిపల్లె వాసులు, గుట్టకాడ బలిజపల్లెలో పంథ్ల వ్యా పారులు నాగరాజ, లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాలలో దాతలు అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు. స్వామి వార్ల ఊరేగింపును గ్రామోత్సవాన్ని మండలంలోని పుర వీధులలో ఘనంగా నిర్వహించారు.

చిట్వేల్ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించిన విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి చిట్వేల్ మండలంలోని సమీకృత బాలుర వసతి గృహన్నీ శనివారం నాడు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్ నందు సౌకర్యాలు చదువుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌ఎ1, ఎఫ్‌ఎ 3 పరీక్షల యందు విద్యార్థులకి వచ్చిన మార్కులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మీకు కల్పిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ జీవితంలో ఒక ఉన్నత లక్ష్యం వైపుగా ఎదగాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పండ్లు అందజేశారు. మునగ చెట్ల ఆకులు మరియు మునగ కాయల వలన చాలా ఆరోగ్యకర ప్రయోజనాలు ఉన్నాయని వాటిని విద్యార్థులకు అందివ్వడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, హాస్టల్ నందు ఖాళీ ప్రదేశం ఉన్నచోట మునగ చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్లకు తెలియజేశారు. సమీకృత బాలుర వసతి గృహ వార్డెన్లు తిరుపతి రెడ్డి మరియు కిరణ్ కుమార్‌లు హాస్టల్లోని పరిసరాలను చాలా పరిశుభ్రంగా ఉంచుతూ పిల్లల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారని అభినందించారు. అనంతరం పాతచిట్వేల్ గ్రామంలోని భద్రకాళి - వీరభద్ర సమేత ఆలయాన్ని సందర్శించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఆలయంలో పురోహితులు శివరాత్రి సందర్భంగా వచ్చిన డిఓ పేరు మీద అర్చన చేసి, దేవుని ప్రసాదాలు అందించి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డితో పాటు వసతి గృహ వార్డెన్లు తిరుపతి రెడ్డి, కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు హరినాథ్, దుర్గరాజు, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు ఖాలేషా తదితరులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలికుంట పంచాయతీ మంగళపల్లెకు చెందిన పిచ్చయ్య అనే రైతు మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు రైతు పేర్కొన్నారు. ఎవరు గుర్తుతెలియని వ్యక్తులు తోటక సమీపంలోని గుట్టకు నిప్పు పెట్టారని అక్కడ నుంచి కాలుకుంటూ మామిడి తోటకు సోకిందని తెలిపారు. గుట్ట చుట్టూ ఉన్న మామిడి చెట్లు అన్ని కాలిపోయాయని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న మామిడి చెట్లు ఉన్నపలంగా ఆకతాయలు చేసిన పనికి కాలిపోయాయని తెలిపారు. అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరహారాన్ని అందించాలని రైతు కోరారు.

జాతరకు ముస్తాబైన శ్రీ మాలే పెద్దయ్య స్వామి గుడి

విశాలాంధ్ర-చిన్నమండెం: మండలంలోని దేవగుడిపల్లి గ్రామ విలవేల్పు దేవుడైన మాలే పెద్దయ్య స్వామి జాతరకు సర్వం సిద్ధమయ్యాయి. చింతోలమాల లో ఆదివారం ఉదయం నుండి ప్రారంభం కానున్న జాతరకు కోనేటిలో నీటి వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా శనివారం అర్ధరాత్రి నుండి జలవాండ్లపల్లి నుండి దేవరేద్దు సాంప్రదాయ పద్ధతిలో మంగళ వాయిద్యాలు వేదమంత్రాలను నడుమ దేవగుడిపల్లెలోని దేవరింటికి చేరుకుని ఆదివారం ఉదయం దేవగుడిపల్లి కురవపల్లి మీదుగా పూజలు అందుకుంటు చింతోళ్ల మాలికి చేరుకున్న దేవరెద్దుతో జాతర ప్రారంభమై బిడ్డల లేనివారు సంతాన వరాల కోసం పెద్ద ఎత్తున మహిళలు వరపడతారు. అనంతరం మొక్కలు చెల్లించుకుని సాయంత్రం నాలుగు గంటలకు బండారు కూడా కార్యక్రమం చేశారు ముగించుకుని రాత్రి అక్కడే ఉన్న దేవఎద్దు సోమవారం ఉదయం కురవపల్లి దేవుడుపల్లి మీదుగా జల్లవాండ్లపల్లికి చేరుకొనడంతో జాతర ముగుస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.. పశు వైద్య శాఖ.!

- -పొరుడు వ్యాధితో మృత్యువాత పడుతున్న గొర్రెలు మేకలు
- -సెల్ ఫోన్ లో సేవలు అందిస్తున్న సచివాలయ సిబ్బంది
- -అందుబాటులో లేని మందులు.. కాపరులకు తప్పని తిప్పలు
- - ఆరు నెలల్లో సుమారు 200 పైగా మృతి చెందిన వైనం
- - చెయ్యి తడిపితేనే వైద్య సేవలు
- - గ్రామీణ ప్రాంతాలలో కొరవడిన పర్యవేక్షణ

విశాలాంధ్ర -రాజంపేట : మనకి ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే సమీపంలో ఉన్నటువంటి వైద్యులను ఆశ్రయించి వైద్యం చేయించుకుంటున్నాము. అయితే నోరులేని మూగజీవాలు గత కొన్ని నెలలుగా అనారోగ్యాల బారిన పడి మృత్యు వాతకు గురవుతున్నాయి. పశువుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుంది. ఆశయం బాగున్న అమలు చేయడంలో క్రింది స్థాయి అధికారులు విఫలమవుతున్నారని చెప్పడంలో సందేహం లేదు. ఇందుకు నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని ఆకేపాడు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి కట్ట కింద పల్లి, ఎస్టీ కాలనీ, హరిజనవాడ, పెద్దూరు, అరుంధతి వాడ,అచ్చనపల్లి అని చెప్పడంలో సందేహం లేదు. ఈ పల్లెలో గత ఆరు నెలల నుండి గొర్రెలు, మేకలు పారుదు వ్యాధితో మేత మేయక నిరసించి మృత్యువాత పడుతున్నాయని కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఆరు నెలల వ్యవధిలోనే సుమారు 200 వరకు గొర్రెలు, మేకలు మృత్యువాతకు గురైనట్లు తెలుస్తోంది. బాగోగులు చూడవలసిన వెటర్నరీ వైద్యులే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకుండా సచివాలయం ఉండే సెల్ ఫోన్ ద్వారా సూచనలు సలహాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు వైద్యశాలలో మందులు కొరత ఉండడంతో పట్టణానికి వచ్చి మందులను తీసుకొని వెళ్లి వాటికి వేసినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. పశువులకు, గొర్రెలకు, మేకలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన వైద్యులే చూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశు వైద్యాధికారి, వెటర్నరీ అసిస్టెంట్ పర్యవేక్షణ చేయవలసి ఉన్నప్పటికీ కార్యాలయాలకే పరిమితమ య్యా రన్నారు. పారుదు వ్యాధితో మృతి చెందుతున్న గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడంతో కాపరులు పూర్తిగా నష్టపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని ఉన్న వాటినైనా బ్రతికించాలని కోరుతున్నారు.

వైద్యం చేయాలంటే చెయ్యి తడపాల్సిందే

గొర్రెలు, మేకలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం చేయాలంటే చెయ్యి తడిపితే గాని సేవలు అందవని పశు కాపరుల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్న లేక ఇంటి వద్దకు వచ్చి వైద్యం చేసినా కూడా మామూలు ఇవ్వాల్సిందే అంటున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మందులు కూడా అందుబాటులో లేవన్నారు.

సత్వరమే వైద్య సేవలు అందిస్తాం - ఏడి ప్రతాప్

ఆకేపాడు ప్రాంతంలో పారుదు వ్యాధితో గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్న సంఘటనపై విశాలాంధ్ర చారవాణిలో పశుసంవర్ధక శాఖ ఏడి ప్రతాప్ ను వివరణ కోరగా సత్వరమే ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటుచేసి వైద్య సేవలు అందిస్తామన్నారు.పారుదు వ్యాధితో గొర్రెలు, మేకలు మృతి చెందుతున్న ఘటన తన దృష్టికి రాలేదన్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు:మహాశివరాత్రి పర్వదినాన్ని గాలివీడు మండల వ్యాప్తంగా శనివారం ప్రజలు, శివభక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు, జాగరణలతో వేడుకగా జరుపుకున్నారు. మహాదేవుడికి మహాన్యాస రుద్రాభిషేకాలు, అర్చనలు, పూజలు, శివపార్వతుల కల్యాణోత్సవాలను అంతటా ఘనంగా నిర్వహించారు. మండలం లోని ప్రసిద్ధ శివాలయాలు అరవీడు గణేశ్ శివ సుబ్రమణ్య నాగుల సహిత వీరాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు నాగ ఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు, ఎగువగొట్టి వీడు శ్రీ రామలింగేశ్వర స్వామి ,గండి మడుగు ఉమా మహేశ్వర స్వామి,తూముకుంట సిగిరివనం మల్లేశ్వరస్వామీ ల ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశి వాయ.. శంభో శంకర..హరహర మహాదేవ అంటు భక్తి పారవశ్యంతో భక్తులు చేసిన శివనామస్మరణలతో శివాలయాలు మారుమ్రోగాయి. శివభక్తుల జాగరణ, ఉపావాస దీక్షల సందర్భంగా శివాలయాల్లో రాత్రివేళ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి లింగోద్భవ పూజలను ఘనంగా నిర్వహించారు. గండి మడుగు ఉమా మహేశ్వర స్వామి క్షేత్ర సందర్శనకు భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. గాలివీడు మండల వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ వారి కుటుంబసభ్యులు మహాశివుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు వస్తుండడంతో అభిషేకాలు, పూజలకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ, గాలివీడు ఎస్ ఐ వెంకట శివ కుమార్ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి వెంకటరమణారెడ్డి ,డాక్టర్ పుల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా ప్రసాదం,ప్రముఖ వ్యాపారులు అయిన గోల్డ్ షాప్ రామాంజులు, మా పటాసులు ఆర్య,,డీలర్ శంకర నారాయణ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నమయ్య జిల్లా నుంచే గాక అటు వైఎస్సార్ జిల్లా,శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

రామాలమ్మ కాలువ వద్ద అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని వెంగమరాజుపోడు సమీపంలో వెలసిన గుడి వద్ద శనివారం గుడి కమిటీ అధ్యక్షులు వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కోరిన కొర్కెలు తీర్చే రామాలమ్మ కాలువ వద్ద ఉన్న గుడికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తుల తాకిడిని అదుపు చేయడం కమిటీ వారికి సాధ్యం కాలేదు.భక్తులు కంపరాజు నాగేంద్రరాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను వైసిపి పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడుని వైసీపీ పోలీసులు రోడ్డుపై బైఠాయించి కాన్వాయ్ ని అడ్డుకోవడం దుర్మార్గమని నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో వైసీపీ పోలీసులు చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌ని అడ్డుకున్నందుకు నిరసనగా శనివారం కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి టిడిపి ప్రధాన కార్యాలయం నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శనగా వెళ్లి అక్కడ తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను పోలీసులు కాల రాస్తున్నారని విమర్శించారు. పోలీసులు చంద్రబాబు సభకు అనుమతి ఇచ్చి మళ్లీ ఎలా రద్దు చేస్తారని ఈ అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిడిపికి లభిస్తున్న ప్రజాదరణను చూసి పూర్వలేక వైసిపి ఓటమి భయంతో నీచమైన దుశ్చర్యలకు పాల్పడుతుందని నిప్పులు చెరిగారు. మాజీ ముఖ్యమంత్రిగా జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన బాబు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పర్యటించే బాబును అడ్డుకోవడం చరిత్రలో వైసిపి పోలీసులకు మాయం మచ్చ ఏర్పడిందన్నారు.రాజకీయ పార్టీలు ఐదు సంవత్సరాలకు కోకసారి మారుతుంటాయి, ప్రభుత్వ ఉద్యోగులు 62 సంవత్సరాలు వరకు విధుల్లో ఉంటారనేది పోలీసులు గుర్తించుకోవాలన్నారు. చంద్రబాబు సభలకు వచ్చే జనాలను చూసి జగన్ కు శరీరంలో వణుకు పుట్టి అరాచకాలకు దిగజారిపోయి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచినేని విశ్వేశ్వరనాయుడు, గడికోట సుబ్బరాయుడు, ముక్కర శంకరయ్య, హస్తి చంద్రశేఖర్ రాజు, సుప్రజ, నాయుడోరి రమణ, కొమ్మా శివ, నాగినేని వెంకటరమణ, మద్దిన గిరి, సుబ్బరాఘవులు, మైనార్టీ నాయకులు బాబాసాహెబ్, తాజుద్దీన్, యామల సిద్దేశ్వర, భత్తల ఈశ్వరయ్య, వల్లెపు శివకుమార్, ఆకెపాటి సుకుమార్ రెడ్డి, దుద్యాల జయచంద్ర, కైకాల శీను, పలిమి కుమార్, రామచంద్రయ్య తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.